కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా

నంగునూర్, నవంబరు 12, ప్రభాతవార్త : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలమాకుల, ముండ్రాయి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కనీస అవసరాలైన తాగునీరు. కరెంటు, నీడ ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు మండలంలోని ఐకెపి సెంటర్ల ద్వారా 312 మంది రైతుల నుంచి 13 వేల 9 వందల 34 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండ మద్దతు ధర పొందడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320, కామన్‌గ్రేడ్‌కు రూ.2300 చెల్లించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎపిఎం మహిపాల్, సీసీ బాలకిషన్, విఓఏ వెంకటేశం,కమిటీ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనను విజయవంతం చేయాలి

డిసిసి ఒబిసిసెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్

చిన్నకోడూరు, నవంబరు 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, డిసిసి ఒబిసి సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వేలో పాల్గొన్నట్లు నడిసిసి ఒబిసిసెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎన్యూమరేటర్లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించినట్లు తెలిపారు. కుల గణన సర్వేను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అజ్జు యాదవ్, బైరోజు రమేష్,చింతల రాజు,గాలిపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతంలో మంత్రి దంపతులు

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 12, ప్రభాతవార్త : ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఏకాదశి పర్వదినాన శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. వ్రతానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, మిక్కిలినేని మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌తో పాటు హుస్నాబాద్ ఆర్‌డివో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

సిద్దిపేట అర్బన్, నవంబరు 12,ప్రభాతవార్త : శ్రీవిద్యారణ్య అవాస విద్యాలయం తడకపల్లిలో 9వతరగతి చదువుతున్న అన్నోజు భరద్వాజ్, ఆరో తరగతి చదువుతున్న చెక్కల చైతన్యలు అఖిల భారత స్థాయి మల కంబ్ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అఖిల భారతీయస్థాయికి ఎంపికకావడం సంతోషంగా ఉందన్నారు. అఖిల భారతీయ స్థాయి పోటీల్లో మొదటి బహుమతి సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

జిల్లా అధికారులపై దాడికి దిగడం హేయం

-టిఎన్‌జివో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

మాట్లాడుతున్న టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 12 ప్రభాతవార్త: జిల్లా అధికారులపై రైతుల పేరుతో కొందరు దాడికి దిగడం హేయమైన చర్య అని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ స్థాపన కోసం రైతులు, గ్రామస్థుల అభిప్రాయ సేకరణ కోసం అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరైనందున లగచర్లలోని ప్రతిపాదిత ఫార్మా కంపెనీ ప్రదేశంలో రైతులు. గ్రామస్థులతో కలిసి గుమిగూడి ఉన్న ప్రదేశానికి వెళ్లిన జిల్లా కలెక్టర్‌పై రైతుల పేరుతో కొందరు దాడికియత్నించడం, జిల్లా అధికారులపై దాడికి దిగడం తగదని, ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉన్నచో గ్రామ సభకు హాజరై విన్నవించాలని, అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తారని, ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా జిల్లా యంత్రాంగం పాటిస్తుందన్నారు. జరిగిన సంఘటనకు నిరసనగా జిల్లాలోని ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో వీధులకు హాజరై నిరసన తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, మెదక్, నర్సాపూర్ యూనిట్‌ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే. శేషాచారి, ఉద్యోగులు విక్రమ్, స్వామి, శ్రీను, సలీం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి చేపపిల్లల పెంపకం దోహదం

ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త: చేపపిల్లల పెంపకంతో మత్స్యకారుల అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా మత్స్యశాఖ నుండి వచ్చిన చేపపిల్లలను ఎమ్మెల్యే సునీతారెడ్డి రాయరావు చెరువులో గంగమ్మకు పూజలు చేసి వదిలారు.అనంతరం ఆమె మాట్లాడుతూ చెరువుల్లో చేపలను పెంచడంతో మత్స్యకారులకు లాభం చేకూరి అభివృద్ధి చెందుతారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలోని అన్ని చెరువులో లక్షలాది చేపపిల్లలను వదిలి పెంచారని,దీంతో మత్స్యకారుల కుటుంబాలు బాగుపడ్డాయని తెలిపారు. కాగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో నియోజకవర్గానికి తక్కువ చెరువుల్లో తక్కువ శాతం చేప పిల్లలను వదలడం జరుగుతుందన్నారు.గతంలో నర్సాపూర్ రాయరావుచెరువులో 2 లక్షల 50 వేల చేపపిల్లలను వదిలితే ప్రస్తుతం 66 వేల చేపపిల్లను వదలడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 24 చెరువుల్లో 19.10 లక్షల చేప పిల్లలను మాత్రమే వదలడం జరిగిందన్నారు. అంతేగాక ఈ చెరువుల్లో చేప పిల్లలను వర్షాకాలం ప్రారంభ సమయంలోనే వేయాల్సి ఉండగా సీజన్ దాటిపోయిందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడివో మధులత, జిల్లా మత్స్యశాఖ ఏడి మల్లేషం, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు సత్యంగౌడ్, శివకుమార్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్‌గుప్త, షేక్‌హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, గుంజరి ప్రవీణ్, తొంట వినయ్, సద్దాం, సలీం, ఇర్ఫాన్, మత్స్యకారుల సంఘం నాయకుల కొండి కుమార్, కొండ నాగభూషణం సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయరావు చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

హుస్నాబాద్ అన్ని రంగాల్లో ముందుండాలి

రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 12,ప్రభాతవార్త హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుండాలని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన రోబోటిక్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్, ఇంగ్లీష్ ల్యాబ్‌లతోపాటు మొబైల్ యాప్‌లను సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలసి ప్రారంభించారు. ఈ ల్యాబ్‌లలో మినీ రోబోలు, సెన్సార్‌లతో తయారు చేసిన అధునాతన పరికరాలను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికకు ఈ ల్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచే ప్రయత్నాలు చేస్తున్నామని, మనం ఎవరికీ తక్కువ కాదని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. హుస్నాబాద్‌లో ఉన్న అన్ని పాఠశాలల్లో ఈ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. కొద్ది రోజుల్లోనే సిద్దిపేటలో సైన్స్ ఫెయిర్ కాంపిటీషన్ ఉంటుందని ఈ కాంపిటీషన్‌లో హుస్నాబాద్ నుండి ప్రతీ పాఠశాల పాల్గొనేవాలన్నారు.బహుమతులు అన్ని హుస్నాబాద్‌లోని మూడు మండలాలకే వచ్చే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు మోటివేట్ చేయాలన్నారు. జడ్పిటిసి హుస్నాబాద్ పేరుతో యాప్ ఉందని విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఈ యాప్ ద్వారా పాఠశాల కార్యక్రమాలు తెలుపుకోవచ్చన్నారు. పాఠశాల నిర్మాణానికి కొటక్ మహేంద్ర వారు రూ. 25 లక్షలతో ముందుకు వచ్చారని భవిష్యత్తులో పాఠశాలకు కావాల్సిన అన్ని అవసరాలు తీర్చే బాధ్యత తనదే అన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ల్యాబ్‌లను విద్యార్థులు ఉపయోగించుకోవాలి

కలెక్టర్ మనుచౌదరి

పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను విద్యార్థులు ఉపయోంచుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. రోబోటిక్ ల్యాబ్‌ల ద్వారా బేసిక్స్ వస్తే వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. మొబైల్ యాప్ ద్వార పాఠశాలలోని కార్యక్రమాలను విద్యార్థుల తల్లితండ్రులు గమనించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాంమ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, మండల ప్రజా పరిషత్ అధికారి మల్లి ఖార్జున్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బండారు మనీల తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షను అభ్యర్థులు ప్రశాంతవంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబంధిత చీఫ్ సూపరిండెంట్, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 17, 18వ తేదీలతో జరిగే పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 37 సెంటర్లను ఏర్పాటుచేయగా 13,408 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్ష రాయనున్నారని తెలిపారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటి పేపర్-1 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిస్టరీ, పొలిటికల్ సైన్స్ పేపర్-2 నిర్వహించడం జరుగుతుందన్నారు. 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఎకానమీ డెవలప్ మెంట్ పేపర్-3 పరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.4 రూట్లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద రెండు ప్రదేశాలలో తనిఖీ చేయాలన్నారు. 16,17,18వ తేదీలలో ఎలాంటి కరెంటు కోతలులేకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి టిజిపిఎస్‌సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణ విజయవంతం చేయాలన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

మంత్రిని సన్మానిస్తున్న ట్రెస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు సన్మానం

సిద్దిపేట అర్బన్, నవంబరు 12, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన ట్రెస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గ మల్లారెడ్డి మంగళవారం హుస్నాబాద్‌లో రాష్ట్ర రవాణ,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గంగరవేణి రవి, జెరిపోతుల జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

చిన్నశంకరంపేట, నవంబరు 12, ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని డీపీవో యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిధి గవ్వలపల్లిలో సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు అందుబాటులో ఉండి వివరాలను ఎన్యూమరేటర్లకు అదించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో గిరజ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు ఉన్నారు.

గవ్వలపల్లిలో సర్వేలో పాల్గొన్న డీపీవో యాదయ్య

పల్లె దవాఖానకు నిర్లక్ష్యపు జ్వరం

పట్టించుకోని అధికారులు.. పరేషన్‌లో పల్లె ప్రజలు

టేక్మాల్, నవంబరు 12, ప్రభాతవార్త: ప్రభుత్వం పల్లె ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకుగాను లక్షలాది రూపాయల వ్యయంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పల్లె దవాఖాన తెరిచి ఉంచి పల్లె వాసులకు వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. టేక్మాల్ మండలంలో 8 పల్లె దవాఖానలున్నాయి. అందులో ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు. ఆశ వర్కర్లు ఉండాలి. టేక్మాల్ మండల పరిధిలోని సూరంపల్లి, వెల్పుగొండ, ధనూర, ఎలకుర్తి, పల్వంచ, టేక్మాల్, తంప్లూర్, బొడ్మట్‌పల్లి గ్రామాలలో ఉన్న పల్లె దవాఖానాల్లోన ఒకటి, రెండు మినహా మిగతావి సరిగ్గా తీయడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పల్లె దవాఖానాలన్ని చెత్తచెదరంతో నిండిపోయి అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయి. సిబ్బంది ఎప్పుడు వస్తారని గ్రామస్థులను అడగ్గా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదు సారూ వారంలో రెండు రోజులు మాత్రమే తీస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నామన్నారు. కాగా పల్లె దవాఖానలోని సిబ్బంది సరిగ్గా పని చేస్తున్నారా లేదా అని పర్యవేక్షణ చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడి సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు గ్రామంలోని ప్రజలకు అవరసమైన వైద్యం అందిచాల్సిన ఆరోగ్య సిబ్బంది సైతం తమ విధులకు దుమ్మా కొడుతూ ప్రజలకు అందాల్సిన వైద్య సేవలను దూరం చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ పల్లె దవాఖానలోనే ఇలాఉంటే మిగత గ్రామాల పరిస్థితి ఏంటని ఉహించుకుంటేనే అర్థం అవుతుంది. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుని పల్లెలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రజలు కొరుతున్నారు.

పల్లెల్లో మూసిఉన్న దవాఖాన

ఎంఎల్‌హెచ్‌పిల జాడెక్కడ..?

పల్లెదవాఖానల్లోనవిధులు నిర్వర్తించాల్సిన ఎంఎల్ హెచ్‌పి ఎక్కడున్నారు అని ఆరాతీస్తే కొంతమందిని టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి విధులను వినియోగించుకుంటునట్లు తెల్సింది. మిగతా వారిని ఎక్కడ ఉంటారో తెలియటం లేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

జిల్లా వైద్యాధికారి శ్రీరాం వివరణ...

పై విషయమై జిల్లా ఆరోగ్యవైద్యాధికారి శీరాంను వివరణ కోరగా పల్లె దవాఖానల్లో పనిచేసే ఆయుష్ వైద్యాధికారులునప్రతి రోజు ఉయదం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలి. ఆదివారం మండల వైద్యాధికారి రాలేని సమయంలో ఎంఎల్‌హెచ్‌పి ఒకరు మాత్రమే మండల ఆసుపత్రిలో ఉండాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పిల ఆధ్వర్యంలో ఎయన్ఎంలు ఆశవర్కర్లు పనిచేయాలన్నారు.ప్రతి సోమవారం గర్భవతుల(ఎఎన్‌సీ) వైద్య పరీక్షలు, మంగళవారం ఓపి చూడాలి. బుధవారం వ్యాక్సినేషన్ గురువారం పాఠశాలల్లోనమెడికల్ క్యాంప్స్ పెట్టాలి. శుక్రవారం ఎఎన్‌సీ, వ్యాక్సినేషన్ చేయాలన్నారు.

శనివారం వ్యాక్సినేషన్‌తో పాటు శానిటేషన్, డెంగ్యూ మలేరియా వ్యాధులపై ఆవ గాహనతో పాటు వైద్యం అందిచాలన్నారు. ఇదంతా మండల వైద్యాధికారి పర్యవేక్షణలో జరుగుతుందని వారి అటెండెన్స్ ఆయనే వేయాలన్నారు.పైవిష యాన్ని విచారణ చేస్తామన్నారు. అధికారులు, సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

రైతులకు అనుకూలంగా

ప్రత్యామ్నాయ రహదారులకు ప్రతిపాదనలు

మెదక్ ఎంపి రఘునందన్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: దుద్దెడ నుంచి రామంచ వరకు గ్రామీణ ప్రాంతాలు మీదుగా వెళ్తున్న ప్రతిపాదిత రోడ్డుపై రైతులు అభ్యంతర వ్యక్తం చేస్తున్నందన 3 ప్రత్యామ్నాయ రహదారులను ప్రతిపాదిస్తున్నట్లు మెదక్ ఎంపి రఘునందన్‌రావు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, నేషనల్ హైవే అధికారులతో కలిసి నూతన ప్రతిపాదిత సూర్యపేట, సిరిసిల్ల జాతీయ రహదారి 365 బి వల్ల ప్రభావతమవుతున్న సిద్దిపేట సమీపంలోని మర్పిడగ, పరిసర 7 గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ డిపిఆర్‌ను తయారు చేసిన ఏజెన్సీ ప్రతినిధి మురళి ప్రాజెక్టు ద్వారా దుద్దెడ నుంచి సిరిసిల్ల వరకు ప్రతిపాదిత రహదారి మ్యాప్‌ను వివరించారు. అనంతరం ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ రాజీవ్ రహదారి కంటే ముందే వెలికట్ట నుంచి బందారం మీదుగా సిద్దిపేట రీజనల్ రింగ్ రోడ్డు మీదుగా రామంచ వరకు, దుద్దెడ నుంచి తుక్కాపూర్, ఘణపూర్ మీదుగా ఇర్కోడు వరకు అక్కడ నుంచి 765 రహదారితో కలిసి రామంచ వరకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. రైతులకు అనుకూలంగా ఉంటుందో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, నేషనల్ హైవే ఈఈ బలరామకృష్ణ, సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్, అధికారులపై దాడి హేయం

భోజన విరామ సమయంలో టిఎన్‌జివోస్ నిరసన

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

సిద్దిపేట రూరల్, నవంబరు 12, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లాలో బొమ్మరసిపేట మండలం లాగిచెర్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఫార్మా విలేజ్‌కి సంబంధించిన ల్యాండ్ విషయంలో అక్కడి ప్రజలకు అధికారులకు జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై జరిగిన దాడిని టిఎన్జీవ్సీ జిల్లాశాఖ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, జిల్లా కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డిలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మధ్యాహ్నా భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్దయెత్తున నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిద్దిపేట టిఎన్జీవ్సీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిఎన్జీవ్సీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, నాగేష్, ఉపేందర్, సుమన్, సాయి, మనోహర్, చైతన్య, కాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త: జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బాలికల వసతి గృహం విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా మోటారు వాహనాల చట్టం, ఫోక్సో చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్టు, ఉచిత న్యాయసేవా సహాయంపై వివరించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, వసతి గృహం మెట్రిన్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపూర్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

కొండాపూర్, నవంబరు 12 ప్రభాతవార్త: కొండాపూర్ సీఐగా వెంకటేశ్వర్లును నియమిస్తూ మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న చంద్రయ్యను మల్టీజోన్-2 కు బదిలీ చేశారు. నూతన సీఐగా బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లు ఎస్సీ కార్యాలయంలో ఎస్సీ రూపేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొండాపూర్‌లో సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

మట్టిని అక్రమంగా తరలింపు..పట్టించుకోని అధికారులు

కోహెడ, నవంబరు 12, ప్రభాతవార్త : మండలంలో యథేచ్ఛగా మట్టి దందా జోరుగా సాగుతుంది. ఎక్కడపడితే అక్కడ యంత్రాలతో కొంతమంది తవ్వకాలు సాగిస్తున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నా ఇటు పోలీసులు, అటు అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అరోపిస్తున్నారు. మండలంలోని ధర్మసాగర్‌పల్లి సమీపంలో జూమ్లా తండాలో ఏకంగా ప్రభుత్వ గుట్టను కూడా వదలకుండా తవ్వేసి సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమ మట్టి దందాకు అనుమతులు లేవు. ఆడిగేవారు అసలే లేకపోవడంతో మట్టి దందా వ్యాపారులు అడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ప్రతి నిత్యం వేలాది రూపాయల విలువ చేసే మట్టి అక్రమంగా తరలిపోతున్న పోలీసులు, అధికారులు పట్టించుకోకపోవడం వెనక మతులాబు ఏమిటన్నంది అర్థం కావడం లేదని ప్రజలు అంటున్నారు. కోహెడ మండలంలో అక్రమంగా సాగుతున్న మట్టి దందాకు కళ్లెం వేయకుంటే ఉన్న గుట్టలను సైతం వ్యాపారులు

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

సికింద్రాబాద్, నవంబర్ 12 ప్రభాతవార్త: పేదలు,బడుగు బలహీన వర్గాల స్థితిగతులను అధ్యాయనం చేసివారికి ప్రభుత్వం సరైన రీతిలో సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టీపీసీసీ కేకేసీ సికింద్రాబాద్ డీసీసీ జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్ కోరారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హీమీ మేరకు సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై సమగ్రమైన సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటేనే అర్హులకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో సమగ్రమైన వివరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సర్వే గురిచి ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, సర్వేకు పూర్తిగా సహకరించాలని గంట రాజుసాగర్ విజ్ఞప్తి చేశారు.

సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

పురానాపూల్,నవంబర్ 12ప్రభాతవార్త: దాదాపు పురానాపూల్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.ఈ మేరకు డివిజన్ పరిధిలోని సన్నం గల్లీ వీధిలో చేపడుతున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఆయన అధికారులు, మజ్లీస్ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వేసే ముందుపైపు లైన్‌లను నిర్మించుకోవాలన్నారు.కొత్త సిసి రోడ్డు వేసిన తరువాత ఎలాంటి పనులను చేపట్టవద్దని సూచించారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలను అందిస్తాం

బేగంబజార్,నవంబర్ 12ప్రభాతవార్త: చెవ్వు,ముక్కు,గొంతు నొప్పితో భాదపడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకుమెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందని కోఠి ఇ.ఎన్.టి ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఆనందచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ముక్కు, గొంతు, చెవ్వు నొప్పితో భాదపడుతూవచ్చే సుమారుగా 500 మంది రోగులకు ఓపి విభాగంలో వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు.రోగిపరిస్థితి పట్టి అత్యవసర శ్రస్త చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు గాను కృషి చేస్తానన్నారు.ప్రతి రోజు ఓపి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగుతుందన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధికి కృషి
- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

పాదయాత్రలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబరు 12 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు .మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాలాజీ కాలనీలో కొత్తగా నిర్మించిన సిసి రహదారులను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించటానికి పాటు పడుతున్నానని తెలిపారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రహదారి వేయవలసిన ప్రాంతాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్దన్,జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,హరీష్,తలారి చిన్న, పాండు యాదవ్,రఘు,సుజాత, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

కిడ్నీ మార్పిడి కోసం రెండున్నర లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నార్సింగి,నవంబరు 12 ప్రభాతవార్త : ఆపదలలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బండ్లగూడ కార్పొరేషన్ సాయిరాం నగర్‌కు చెందిన జ్యోతికి నిమ్స్‌లో కిడ్నీ మార్పిడి చేశారు.ఈ చికిత్సకు జ్యోతికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి.ఇందులో 2.50 లక్షల రూపాయలు ఎల్ఓసీ చెక్కును స్థానిక కార్పొరేటర్ శ్రీ నాథ్‌రెడ్డితో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జ్యోతి భర్తకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.సిఎం సహాయ నిధి కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యంను అందజేస్తుందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.ప్రజలు ఇచ్చిన వివరాలు ఆధారంగానే భవిష్యత్తులో ఫించన్లు,రేషన్ కార్డులు,ఇళ్లు ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.కృష్ణారెడ్డి,కార్పొరేటర్ సాగర్ గౌడ్,నాయకులు రామ్ ప్రసాద్,విష్ణు,ప్రేమ్ కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు : ఎమ్మెల్యే

కొంపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త : 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్‌లోని ఠాగూర్ హై స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బెస్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ కృత్రిమ మేదస్సుతో విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయవచ్చని రానున్న రోజుల్లో ప్రతి రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తప్పనిసరి కానుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకాలతో పాటు కంప్యూటర్, శాస్త్ర సాంకేతిక రంగాలను పునికి పుచ్చుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలికిన ఠాగూర్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు ప్రొఫెసర్ డాక్టర్ ఇందిరారాణి, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీని వాస్, ఐటిఐ గెజెటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీనివాస్,ఆగర్ సైబర్ ఎక్స్ సంస్థ ఐటీ డైరెక్టర్ సుమన్,ఎర్వ శంకరయ్య, అబ్దుల్ ఖాదర్, లక్ష్మీనాథ్, రహీం, కార్తీక్‌గౌడ్ పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న అవినీతి చేపలు

-కమిషనర్, జెడ్సీ చెప్పినా పటించుకోం.. అంతా మా ఇష్టం
-మూసాపేట సర్కిల్ 23లో అక్రమ నిర్మాణాలు కోకొల్లలు
-ఉదయం తనిఖీలు. సాయంత్రం సెటిల్‌మెంట్లు.. రాత్రి వసూళ్ళు..

హైదరాబాద్, నవంబరు12 ప్రభాతవార్త

మూసాపేట సర్కిల్ 23 పరిధిలోని అనేక ప్రాంతాల్లో అడ్డూ అదుపులేకుండా అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ మహిళా అధికారి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఉదయం నిర్మానాల తనిఖీలు, సాయంత్రం సెటిల్‌మెంట్లతో కొందరు అధికారులు, సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బ్రోకర్లు, లైసెన్స్ ప్లానర్లతో తమ కింద పనిచేసే సిబ్బందితో అధికారులు రాత్రి వేళల్లో అక్రమ నిర్మానాలు సక్రమంగా సాగేందుకు అక్రమ వసూళ్ళు చేయిస్తున్నట్లు సమాచారం. అక్రమ నిర్మానాలను అడ్డుకోవాలని స్వయంగా జిహెచ్ఎంసి కమిషనర్‌తోపాటు జోనల్ కమిషనర్ ఆదేశాల్ని అధికారులు పట్టించుకోవడం లేదు. జెట్ వేగంతో అభివృద్ధి చెందుతున్న మూసాపేట సర్కిల్‌లోని కెపిహెచ్‌బికాలనీ, మూసాపేట, బాలాజీనగర్ డివిజన్లలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు సర్కిల్ 23 కార్యాలయంలో కీలక బాధ్యతల్ని ఓ అధికారి, ఓ మహిళా అధికారితోపాటు బహుళ అంతస్తుల భవనాలు, వ్యక్తిగత గృహాల నిర్మాణాలు సక్రమంగా సాగేందుకు తమ సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో వ్యక్తిగత గృహాలతోపాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు అపార్ట్‌మెంట్లు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. దీంతో అధిక శాతం నిబంధనల్ని ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్నవే. పెద్దఎత్తున పెరుగుతున్న నిర్మాణాలకు అనుగుణంగా జిహెచ్ఎంసి ఆదాయం కూడా పెరగాల్సి ఉంటుంది. అయితే మూసాపేట సర్కిల్‌లోని కొందరు అధికారులు చేతివాటానికి అలవాటు పడి అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందించి గ్రేటర్ ఆదాయానికి రూ.కోట్లలో గండికొడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే టౌన్‌ప్లానింగ్ విభాగంలోని కిందిస్థాయి ఉద్యోగులు అక్కడ చేరి హెడ్ ఆఫీసులో కలవాలని హుకుం జారీ చేస్తారు. ముడుపులు అప్పగిస్తేనే అక్రమ నిర్మాణం సక్రమంగా కొనసాగుతుంది. అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జీప్లస్ ట్ వరకు అనుమతులు తీసుకుని ఐదారు అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే అధికారులు ఏ మేర అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారో అర్థమవుతుంది. అనేక మంది బిల్డర్లు అయితే నిబంధనల్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు. సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. తీసుకున్న అనుమతుల కంటే అదనంగా అంతస్తుల్ని నిర్మిస్తున్నా పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మాణాలను అడ్డుకునే దానికంటే అందినంత దండుకోవడమే మేలు అన్న చందంగా కొందరు వ్యవహరిస్తుండడం వల్లే అడ్డదిడ్డంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి

జిహెచ్ఎంసి కార్యాలయం

రెచ్చిపోతున్న అవినీతి చేపలు పట్టించుకోని జిహెచ్ఎంసి పెద్దలు..

మూసాపేట సర్కిల్ 23 కార్యాలయంలో ఓ మహిళా అధికారితోపాటు కొందరు వ్యక్తిగత గృహాల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో దానికి లక్షలాది రూపాయల్ని రేటు కట్టి తమ వసూళ్ళ దందాను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ నెలకొన్న అవినీతి వల్ల అనేక ప్రాంతాల్లో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయంతోపాటు కూకట్‌పల్లి జోన్ అధికారులు పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మానాలను గుర్తించి బిల్డర్లు నిర్మానదారులతో బేరసారాలకు దిగి అందినంత దండుకుంటున్న అవినీతి తిమింగలాలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో తనకు అడ్డే లేదన్న ధీమాతో ఓ మహిళా అధికారి అక్రమ నిర్మానాలు సక్రమంగా సాగేందుకు తన వంతు సహకారం అదిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నారు. వాస్తవానికి ఉన్నతాధికారులు సర్కిల్ పరిధిలో పర్యటించి అక్రమ నిర్మాణాల విషయంలో దృష్టిసారించి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఈ విషయంలో దృష్టిసారించడంలేదు. సర్కిల్ 23 టౌన్‌ప్లానింగ్ విభాగంలో నెలకొన్న అక్రమాలపై గ్రేటర్ ఉన్నతాధికారులు మౌనం వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొందరు మామూళ్ళ రేట్లను మరింతగా పెంచి తమ వసూళ్ళ దందాను నిరాటంకంగా కొనసాగిస్తున్నట్లు తెలిసింది. బిల్డర్లతోపాటు అక్రమ నిర్మానదారుల వద్ద రూ.కోట్లాది రూపాయల్ని కొందరు అధికారులు, సిబ్బంది ఏ మేర గడ్డి మేశారో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేయాలి : గౌతమ్ రావు

హైదరాబాద్, నవంబర్ 12,ప్రభాతవార్త: సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీని పటిష్టం చేసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం బీజేపి నగర కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికలు 2024 కు సంబంధించి వర్కుషాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ బూత్ స్థాయిలో బలమైన శక్తిగా అవతరించినప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి భారతీయ జనతా పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయని గౌతమ్ రావు వివరించారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీకాంత్ నియమితులయ్యినట్లు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాష్ట్ర సహ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, శ్రీకాంత్, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, కృష్ణ గౌడ్, సందీప్ సాయి, నంద కిషోర్ యాదవ్, పందిర్ల ప్రసాద్, చిట్టి శ్రీధర్, వనం రమేష్, రమేష్ యాదవ్, యశ్వంత్, ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌతంరావు, రాంచంద్రారెడ్డి, ఆనంద్‌గౌడ్ తదితరులు

కోడ్‌లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలి

చిక్కడపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు ఎక్కడ కూడా లేవని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై మంగళవారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజకు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సంస్థ కేంద్రకార్యాలయంలో మాట్లాడారు. కుటంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్-1 ఫాంలో 13వ నెంబరు కాలమ్‌లో దివ్యాంగులు అని అడిగారని, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని, సర్వే పత్రంలోని కాలమ్-13లలో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్‌బుక్ ఇచ్చారని, ఈపుస్తకంలో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవన్నారు. ప్రభుత్వం 21 రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకరమని, సర్వేలో వైకల్యాలను గుర్తించకుండా ప్రభుత్వం ఈ వర్గాలను మోసం చేసిందని, సకలాంగులకు, కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వీరికి ఎందుకు ఇవ్వడం లేదని విమర్శించారు. వికలాంగుల వివరాలు లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగులపట్ల వివక్షత తప్ప మరొకటి కాదని, ప్రభుత్వమే వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని ఖండించారు. సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక కోడ్ ఉండాల్సిన అవసరం ఉందని, వైకల్యాలను వెంటనే కోడ్‌లు కేటాయించి సర్వే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 21 రకాల వైకల్యాలను సేకరించకుండా సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎస్‌డి జాతీయ కన్వీనర్‌లు వి.భారతి, కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

షియా ముస్లింలకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కేటాయించాలి

షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్

సమావేశంలో మాట్లాడతున్న షబ్బీర్ అలీమీర్జా, హిదాయత్ అలీ మీర్జా, మహ్మద్ అలీ హైదర్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 12,ప్రభాతవార్త: షియా ముస్లిమ్ రాజకీయంగా ఎదిగేందుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ చైర్మన్ షబ్బీర్ అలీమీర్జా డిమాండ్ చేశారు.ఈమేరకు మంగళవారం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైక్రో మైనార్టీగా ఉన్న షియాలను అన్ని సంస్థలు, ప్రభుత్వ శాఖలల్లో ప్రాధాన్యత పోస్టులు, రాజకీయంగా నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తాము 10లక్షలకు పైగా ఉన్నప్పటికీ ఎలాంటి పథకాలు అందకపోవడంతోపాటు, చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు సైతం అందడం లేదన్నారు. తమకు జరగుతున్న అన్యాయంపై హైకోర్టులోపిటిషన్ వేయగా కేంద్ర రాష్ట్ర శాఖలకు అక్టోబర్ 4న హాజరుకావాలని అన్ని శాఖలకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. కావున ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలను అనుసరించి షియాముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు హిదాయత్ అలీ మీర్జా, సయ్యద్ షకీల్ హైదర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబిద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ మహ్మద్ అలీ హైదర్, నేషనల్ కన్వీనర్ సయ్యద్ హైదర్ రాజాన క్వీ, అక్బర్ అలీ మీర్చా తదితరులు పాల్గొన్నారు.

కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

పేట్ బషీరాబాద్, నవంబర్ 12, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలివారు. ఈ సందర్భంగా పలు వినతులు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం పలు శుభకార్యాలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనగుప్తా, శ్రీరాములు, యాదగిరి, నరసింహారెడ్డి, సురేష్, లింగం రవి, మల్లికార్జునరావు, మూర్తి, వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : సిపిఐ

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

నిజాంపేట్, నవంబర్ 12, ప్రభాతవార్త

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో ప్రభుత్వ భూమిని 7 ఎకరాల 36 గుంటలు స్థలం కబ్జా చేసి జరుపుతున్న అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్‌కు మంగళవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి ప్రైవేట్ పత్రాలతో కబ్జా చేయడం అలవాటుగా మారింది. నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో చాలా వరకు కబ్జా జరిగిందని, దీనిపై అనేక సార్లు కలెక్టర్‌కు, మండల తహసీల్దార్‌కు, కమీషనర్‌కు ఫిర్యాద చేయడం జరిగింది. కానీ తుతుమంత్రంగా కులగొట్టడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే అట్టి ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశీ యాదయ్య, వాసు, ఢిల్లేశ్వర్ రావులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : బిక్షపతి యాదవ్

నిజాంపేట్, నవంబర్ 12, ప్రభాతవార్త

నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌ని మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌ని కలిసి వివిధ కాలనీలలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో పెద్దపీట వేయాలని వారు నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు బిజెపి తరపున ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచిన్, ప్రసాద్, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం..

జీడిమెట్ల, నవంబర్ 12, ప్రభాతవార్త

ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీయల్ ఏరియాలో జెఎస్పీ ఇంజనీరింగ్ అండ్ సర్వీస్ ఇండస్ట్రీయల్ కంపెనీలో పిల్ల శభాష్టియన్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాలుగా జెఎస్పీ ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అకారణంగా విధుల నుంచి తొలగించడం జరిగింది. శభాష్టియన్ కార్మిక నాయకులు చింతల నాగరాజుని ఆశ్రయించగా కంపెనీ ఎండి ఆంజనేయులుచే చర్చలు జరిపి, ఆ కార్మికుడికి 1,50,000 రూపాయలు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగ నాగరాజు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యాలు కార్మికులచే శ్రమ దోపిడీకి పాల్పడుతూ అన్యాయంగా విధుల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన తెలంగాణ ప్రభుత్వం కార్మికుల పేద ప్రజల పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చిన తన వంతు న్యాయం చేయడానికి ముందుంటానని తెలిపారు. కాగా సోమవారం కార్మికుడికి నాగరాజు నివాసంలో చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటీరియల్ డిజైనర్ శేషురావు, దేవేందర్, సాయినాథ్, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెలుగు భాషలో సమగ్రమైన పద కోశం అవసరం : న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

చిక్కడపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త: తెలుగు భాషలో సమగ్రమైన పదకోశం అవసరం ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. ఇటీవలే పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మాతృభాషలో తీర్పులు అనువాదం చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల వారి భాషలకు చెందిన పదకోశం సమగ్రంగా ఉన్నందున అక్కడ తీర్పులు త్వరితం అనువాదం అవుతున్నాయని అన్నారు. ఫిర్యాదుదారులు తమ భాషలో తీర్పులు తెలుసుకోవడం అవసరమన్నారు.మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాననభలో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా సంస్థల నిర్వహణలో 52 మంది కథా రచయితలు రాసిన 'కొత్త కథలు-6వ భాగం ఆవిష్కరణ సభ ఆ సంస్థల నిర్వాహకులు కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధాదేవి ఆధ్వర్యంలో జరిగింది. 'కొత్త కథలు' సంపుటిని లాంఛనంగా డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి(అమెరికా)కు అంకితమిచ్చారు. ఈ కార్

గంగాపూర్‌లో సర్వేను తనిఖీ చేస్తున్న ఆర్డీవో చంద్రకళ

సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేసిన ఆర్డీవో

మర్కుక్, నవంబరు 12 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను మర్కుక్ మండలం గంగాపూర్ గ్రామంలో గజ్వేల్ ఆర్డీవో వివిఎల్ చంద్రకళ తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని, ప్రతి కుటుంబంలో పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని తెలిపారు. కుటుంబ సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరీఫా, ఎంపిడిఓ అబ్జలొద్దీన్, ఎస్ఈఎస్ సూపర్ వైజర్స్ శ్రీధర్, యాదగిరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డెబోరా రాణి, ఏఈఓ రజినీకాంత్, పిఎస్ఎస్ ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం తనిఖీ

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్న వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొకరు తరలిరావాలి

జెఎసి చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్

సమావేశంలో పాల్గొన్న చేర్యాల జేఏసి సభ్యులు

చేర్యాల, నవంబరు 12, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 30న జరిగే ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొకరు తరలిరావాలని జేఏసి చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం జెఎసి కార్యాలయంలో సభ్యులందరు కలిసి దీక్షను విజయవంతం చేయడంపై చర్చించుకున్నారు. రెవెన్యూ డివిజన్ ఆకాంక్ష నెరవేర్చడం కోసం జరిగే ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు పూర్మ ఆగంరెడ్డి, కామిడి జీవన్‌రెడ్డి, అంకుగారి శశిధర్‌రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, ఒగ్గు రాజు, మల్లిగారి యాదయ్య, భూమిగారి మనోహర్, ఆడెపు నరేందర్, మ్యాక మల్లేశం, బుట్టి సత్యనారాయణ, బుట్టి బిక్షపతి, ఆది శ్రీనివాస్, మంజే మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, చెరుకు రమణారెడ్డి, పందిళ్ల నర్సయ్య, కరెడ్ల రఘుపతిరెడ్డి, పిల్లి చంద్రం, కొండపాక బిక్షపతి, సుందరగిరి భాస్కర్, పాకాల ఇసాక్, ఈరి భూమయ్య, చందా శ్రీకాంత్, రామగళ్ల నరేష్, గోపు ఆరోగ్యరెడ్డి, బండి శ్రీనివాస్, వెంకటాద్రి, పోతుగంటి ప్రసాద్, మోకు ఉదయ్‌రెడ్డి, పాస్టర్ మోజోస్, వెలుగల శ్రీనివాస్, అంబటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా

నంగునూర్, నవంబరు 12, ప్రభాతవార్త : గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా సూచించారు. మంగళవారం ముండ్రాయి గ్రామంలో గ్రామైక్య సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు వ్యాపారాలపై మొగ్గు చూపి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాలలో వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు ద్వారా వివో ద్వారా మహిళలకు తక్కువ వడ్డితో రుణాలు అందజేస్తామన్నారు. రుణాల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించిందన్నారు. లోన్ తీసుకున్న సభ్యురాలు మరణిస్తే రెండు లక్షల వరకు లోన్ బీమా వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘం పుస్తకాలు మీ కిపర్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రాయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిఎం మహిపాల్, సీసీ బాలకిషన్, వివోఎ,గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా దినకర్

చిన్నశంకరంపేట, నవంబరు 12,ప్రభాతవార్త: విద్యుత్ శాఖ నూతన ఏఈగా దినకర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. హైదరబాద్‌లోని కొంపల్లిలోని విద్యుత్ ఉప కేంద్రంలో సబ్ ఇంజనీర్‌గా విదులు నిర్వహించాడు. పదోన్నతిపై ఏఈగా ఇక్కడికి వచ్చాడు. ఇక్కడ పనిచేసిన ఏఈ సతీష్ బాబు ఏడిగా పదోన్నతిపై బదిలిపై వెళ్లాడు. రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఆయన కృషిచేస్తానన్నారు

నాయీ బ్రాహ్మణులకు రాజకీయాల్లో స్థానం కల్పించాలి

జహీరాబాద్, నవంబరు 12,ప్రభాతవార్త: రాజకీయాల్లో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పించాలని వినత చేస్తూ మంగళవారం బీసీ కమీషన్ చైర్మన్ వెంకటేశ్వర్లుకు సంఘం రాష్ట్రనాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో నాయీ బ్రాహ్మణులకు 70 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఎదిగేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ పదవులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించి సీట్లు కేటాయించాలన్నారు. రిజర్వేషన్లు బిసిఏలో కొనసాగుతున్న నాయి బ్రాహ్మణులకు దామాషా పద్ధతిలో పదవులు కేటాయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ ఎత్తివేసిన మాదిరిగా నాయి బ్రాహ్మణులకు క్రిమిలేయర్‌ను ఎత్తి వేయాలని, లేని పక్షంలో జాతీయ వెనుకబడిన తరగతుల క్రిమిలేయర్ పరిమితిని 18 లక్షల వరకు పెంచాలని కమీషన్‌ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కమిటి కన్వీనర్ ఎం సూర్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ సుధాకర్, ఉపాధ్యక్షులు తుకారం, సభ్యులు చంద్రయ్య, గోపాల్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిసి కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేస్తున్న నేతలు

అధికారులపై దాడిచేసినవారిని కఠినంగా శిక్షించాలి

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న అధికారులు



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న చేర్యాల రెవెన్యూ అధికారులు

గజ్వేల్, నవంబరు 12 (ప్రభాతవార్త): పేదల సంక్షేమానికి రాష్ట్రంలోని అధికారులు సేవలు అందిస్తున్నట్లు టిఎన్‌జిఓస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు లింగం, ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఐఓసి కార్యాలయం ఎదుట ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బొమ్మరాసిపేట్ మండలం లగిచెర్ల వద్ద ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూ సేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించడానికి వెళ్లిన కలెక్టర్, కొడంగల్ గడా అధికారితోపాటు తహసీల్దార్‌పై దాడి చేయడం మంచిపద్ధతి కాదన్నారు. అధికారుల వాహనాలు ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనకు పాల్పడిన నిందితుల పట్ల ప్రభుత్వం కఠినవైఖరి అవలంభించి శిక్షిస్తేనే అధికారులు స్వేచ్ఛగా సేవలు అందిస్తారన్నారు. ప్రత్యేక రక్షణ కలిగిన జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బందితో వెళ్లిన ఇతర అధికారులపై విచక్షణారహితంగా దాడులు జరిపి భయభ్రాంతులకు గురిచేసినవారిని వదిలిపెట్టవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగం చేయాలంటేనే భయపడాల్సి వస్తుందని, రాజకీయ ప్రేరేపిత చర్యలతోనే ఉన్నతాధికారులపై దాడి జరిగినట్లు భావిస్తున్నామన్నారు. తాము ప్రజల మనుషులమని, ప్రభుత్వం, నాయకులకు ఎవరికి వ్యతిరేకం కాదని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాజశేఖర్‌రెడ్డి, భరత్, బిలాల్, శ్రావణ్, కృష్ణ, శ్రీధర్, వివిధశాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేర్యాలలో...

చేర్యాల, నవంబరు 12, ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండల పరిసరాల్లో వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఇతర ఉద్యోగులపై కొంత మంది వ్యక్తులు దాడులు చేసిన దానికి నిరసనగా టిఆర్ఇఎస్ఏ పిలుపు మేరకు మంగళవారం చేర్యాల తహసీల్దారుతో పాటు సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని వారు కోరారు. తహసీల్దారు సమీర్ అహ్మద్‌ఖాన్, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అయిలయ్య, టైపిస్టు రవీందర్, జూని యర్ అసిస్టెంట్లు దిలీప్, అనూష, సంతోష రికార్డ్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డిఇవో వెంకటేశ్వర్లు

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డిఇవో వెంకటేశ్వర్లు

జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని రంజోల్ మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయంలో విలువైన సమాచారం తెలుసుకోవచ్చన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంతో డీఈఓ ప్రత్యేకంగా సమావేశం అయి జహీరాబాద్‌లో జరిగే సైన్స్ ఎగ్జిబిషన్, న్యాస్ తదితర కార్యాక్రమాలతో పాటు ఇతర పెండింగ్ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బసవరాజ్, ఉపాధ్యాయులు, ప్రైవేటుపాఠశాల యాజమాన్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

నర్సాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: ఫార్మా డి సీటుసాధించిన ఓ పేద విద్యార్థినికి బిజెపి మహిళా మోర్చా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన యహీయాఖాన్ కూతురు సిమ్రాన్‌కు సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో నున్న ఎంఎన్ఆర్ కాలేజిలో ఫార్మా డీ సీటు వచ్చింది. సిమ్రాన్ కుటుంబీకులు అంత ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న కవితారెడ్డి స్పందించి సిమ్రాన్ ఫార్మా డి చదువు కోసం ఆమె స్వయంగా ఉదార స్వభావంతో రూ. 20 వేల నగదును ఆమె తండ్రి యహీయాఖాన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్, నాయకులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫీజు అందజేత

చిన్నశంకరంపేట, నవంబరు 12,ప్రభాతవార్త: మండల పరిధి జడ్పీ ఉన్నత పాఠశాల దర్పల్లిలో పదవతరగతి విద్యార్థులకు విద్యుత్ శాఖ అసిస్టెంటు ఇంజనీర్ వెంకటలక్ష్మి సౌజన్యంతో వార్షిక ఫీజును హర్ట్ టూ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రవినాయక్ మంగళవారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ చౌదరికి అందించారు. పాఠశాలలోని 36 మంది విద్యార్థులకు వార్షిక ఫరీక్ష ఫిజును చెల్లించామని, విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. గతంలో కూడ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించామని, పాఠశాలలో మౌళిక వసతులకు స్వచ్ఛంధ సంస్థ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్, నరేష్ కుమార్, రఘుషా,రవిందర్, సుభద్రలు పాల్గోన్నారు.

ట్రిపుల్ ఐటిలో ఆత్మహత్య చేసుకున్న

విద్యార్థినికి న్యాయం చేయాలి

-ఎబివిపి మెదక్ నగర కార్యదర్శి అనిల్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 12 ప్రభాతవార్త: బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి న్యాయం చేయాలని, ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి మెదక్ నగర కార్యదర్శి అనిల్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో అఖిల భరతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మెదక్ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ ద్వితీయ సంత్సరం చదువుతున్న విద్యార్థిని స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని, పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులకు అక్కడున్న యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బంది, సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధాకరమన్నారు. ఇలాగే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారన్నారు. ఇలా బాసర త్రిపుల్ ఐటీలో విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి విద్యార్థి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఏబీవీపీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి కార్తికేయ, చిన్న, నందకిషోర్, నాగరాజు, కార్యకర్తలు నీరజ్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న ఎబివిపి నాయకులు

పేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

నర్సాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ పథకం భరోసా కలిగించి ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు ఆమె అందజేశారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు తుకారాం తండాకు చెందిన కాట్రోత్ మోహన్ తండ్రి బాల్య అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ. 60 వేల చెక్కును, జగన్నాథరావు కాలనీకి చెందిన సందానికి మంజూరైన రూ. 42 వేల చెక్కును, అదేవిదంగా రుస్తుంపేట గ్రామానికి చెందిన రమేశ్‌కు రూ. 60 వేల చెక్కును, బాలమణికి రూ. 48 వేలు, కాగజ్‌మద్దూర్ గ్రామానికి చెందిన ప్యాట సత్తయ్య తండ్రి కిష్టయ్యకు రూ. 37 వేలు, నర్సాపూర్ పట్టణానికి చెందిన దుర్గప్పగారి లక్ష్మి భర్త సంజీవ్‌గౌడ్‌కు రూ. 23 వేలు, ఇబ్రాహింబాద్ గ్రామానికి చెందిన మొగులయ్య తండ్రి లక్ష్మయ్య కు రూ. 23 వేలు, ఇదే గ్రామానికి చెందిన బి.లక్ష్మయ్యకు రూ.16 వేల చెక్కును ఎమ్మెల్యే సునీతారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు సత్యంగౌడ్, శివకుమార్,రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్ గుప్త, షేక్ హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గుంజరి ప్రవీణ్, తొంట వినయ్, నర్సింగరావు, మాజీ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, ఉమ్లానాయమక్, పాషా, మదన్‌మోహన్‌రావు, జగపతి, సలీం, రాకేవ్‌గౌడ్, ఇర్ఫాన్, సద్దాం నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేగ నియంత్రణకు చర్యలు : జోగిపేట సిఐ

చౌటకూరు, నవంబరు 12, ప్రభాతవార్త: సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారపై వాహనాల వేగ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక ర్యలు చేపట్టారు. తాద్దానిపల్లి చౌరస్తా, సుల్తాన్‌పూర్ గ్రామాల వద్ద జాతీయ రహదారిపై జిగ్‌జాగ్‌గా మార్చారు. ఆయాప్రాంతాల్లో మంగళవారం పోలీసులు డ్రమ్ములకు ఎల్లో స్టిక్కరు అతికించడమే కాకుండా భారీకేడ్లను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నట్లు గుర్తించిన పోలీసులు వాహనాల నియంత్రణకు పూనుకున్నారు. వాహనాల చోదకులు నిదానంగా వాహనాలను తోలుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలిని సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్‌లు వాహన చోదకులకు సూచించారు.

ఆలయ నిర్మాణానికి ఎఎంసి చైర్మన్ విరాళం

చౌటకూరు, నవంబరు 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి మార్కెట్ కమిటి చైర్మన్ రాంచందర్‌నాయక్ రూ. 50 వేల విరాళాన్ని అందచేశారు. తండ్రి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి సహకారం అందచేసినట్లు రాంచందర్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బొమ్మ రాజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు, భూమయ్య, నర్సింలు, ప్రభాకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి మహా యజ్ఞం

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 12 ,ప్రభాతవార్త: సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాయి మాణిక్‌నగర్ కాలనీలో నిర్వహించిన 9కుండముల గాయత్రి మహాయజ్ఞం మంగళవారం ఘనంగా జరిగింది. రెండురోజులపాటు నిర్వహించిన ఈ యజ్ఞంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శాంతికుంజ్ హరిద్వార్‌రు చెందిన ప్రజ్ఞాపుత్రుల ఆధ్వర్యంలో జరిగిన గాయత్రీ యజ్ఞంలో 51 పుణ్యదంపతులు పాల్గొన్నారు. గాయత్రి దేవి మహాయజ్ఞంలో పుంసవనం, నామకరణం, విద్యారంభం, గాయత్రి మంత్రదీక్ష మున్నగుసంస్కారాలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో గాయత్రీ మాత మహా యజ్ఞం జరిగిందని, సాయిమాణిక్‌నగర్ అసోసియేషన్ కాలని అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగిందని,సాయంత్రం దీప మహాయజ్ఞం, గాయత్రిమాతకుహారతులు,పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆవుల రాజిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

వెల్దుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కుటుంబాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు. రాజిరెడ్డి నానమ్మ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈవో లీలావతికి సన్మానం

వెల్దుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం పిఆర్‌టియుటిఎస్ నేతలు ఎంఇవో లీలావతికి మండల వనరుల కేంద్రంలో స్వాగతంపలికి ఘనంగా సన్మానించారు. అలాగే ఇప్పటివరకు పనిచేసిన యాదగిరికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, మండల అసోసియేట్ సభ్యులు శ్రీశైలం, బ్రహ్మానందం, ప్రధానోపాధ్యాయులు ధర్మపురి, అక్బర్, రవి కుమార్, అక్బర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వియత్నాం వర్సిటీకి ఆతిథ్య ఉపాధ్యాయుడిగా ప్రొ. నిరంజన్ అప్పలస్వామి

పటాన్‌చెరు, నవంబరు 12,ప్రభాతవార్త: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరబాద్‌లోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి కృత్రిమ మేథ(ఏఐ)పై ఈనెల 10 నుంచి 24వ తేదీవరకు ఆతిథ్య ఉపన్యాసాలు ఇవ్వడానికి వియత్నాం హోచిమిన్ సిటిలోని వియోన్ డాంగ్ కళాశాలకు బయలుదేరి వెళ్లారు. అధ్యాపక వృత్తిలో 25 సంవత్సరాల భోధనానుభవం నవంబర్ 2022,2023 రెండు విద్యాసంవత్సరంలో రెండు వారాలపాటు వియోన్ డాంగ్ కళాశాల విద్యార్థులకు జావా,ప్లట్టర్‌లో ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు. భోదన బాధ్యతలతోపాటు, డాక్టర్‌నిరంజన్ సైబర్ సెక్యూరిటిపై చేపట్టిన పరిశోధనా ప్రాజెక్టులో నిమగ్నమై ఉన్నారు. సైబర్ సెక్యూరిటి, మెషిన్ లెర్నింగ్‌లో పీహెచ్‌డీని కలిగి ఉన్న ఆయన 21 పాఠ్య పుస్తకాలను రచించారు. ఐ ట్రిపుల్ ఈ సీనియర్ సభ్యునిగా 2024 ఐ ట్రిపుల్ ఈ కంప్యూటర్ సొసైటి బెంగళూరు విభాగం కార్య నిర్వాహక సభ్యునిగా డాక్టర్ నిరంజన్ సాంకేతిక పురోగతి, సైబర్ సెక్యూరిటిపై అవగాహనను పెంపొందించడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. అదే చాప్టర్‌లో సైబర్ సెక్యూరిటి స్పెషల్ టెక్నికల్ కమ్యూనిటి కార్యదర్శిగా కూడ పనిచేస్తున్నారు. డాక్టర్ నిరంజన్ బహుముఖ నైపుణ్యాలు విద్యారంగానికి మించి విస్తరించాయి పోర్ట్రెయిట్, నేచర్ ఫోటోగ్రఫి అంటే మక్కువ చూపడంతో పాటు బలమైన నెట్ వర్కింగ్ సామర్థ్యాలు, సానుకూలతలు ఆయన భోధన, పరిశోధనా కార్యక్రమాలకు మరింత శోభనిస్తున్నాయి. బహుముఖ ప్రజ్ఞత కూడిన ఆయన అభిరుచి అంతర్జాతీయ విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతలకు పరిచయం చేయడమే గాక వారిని అనుసంధానించడానికి కూడ తోడ్పడుతుంది.

మంత్రితో మాట్లాడుతున్న కల్లుగీత కార్మికులు

చిన్న మల్లయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కల్లుగీత కార్మిక సంఘం వినతి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 12, ప్రభాతవార్త: పట్టణంలో దేశిని చిన్న మల్లయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మంత్రిని సంఘం నాయకులతో కలసి దేశిని చిన్న మల్లయ్య హుస్నాబాద్ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం హుస్నాబాద్‌లో గౌడ కమిటీహాల్‌కు సంబంధించిన 10 గుంటల స్థలం కేటాయింపులో జరుగుతున్న జాప్యాన్ని మంత్రికి వివరించినట్లు రవిందర్‌గౌడ్ తెలిపారు. బిసి సంక్షేమ సంఘం నాయకులు చొక్కా చారి, తిరుపతిగౌడ్, శ్రీనివాస్, రాజు, మహేందర్, మల్లయ్య,మల్లేశం, రాజయ్య, అయిలయ్య, రామస్వాతి తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-గజ్వేల్ ఎఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, నవంబరు 12 (ప్రభాతవార్త): రైతుల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషిచేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండల పరిధిలోని జాలిగామ రోడ్డులో వాసవీ కాటన్ ఇండస్ట్రీస్, బయ్యారంలోని శివగంగ కాటన్ ఇండస్ట్రీస్‌లో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రైతుల కోసం సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దళారుల వద్దకు పత్తి కానీ, ధాన్యం కానీ తీసుకెళ్లవద్దని, కొనుగోలు కేంద్రాల ద్వారా ప

Main-IV(MDK)-NOV 12:Main-IV(MDK)-NOV 12.qxd 11/12/2024 7:40 AM Page 1

దామర్‌గిద్దలో కొనసాగుతున్న సర్వే

దామర్‌గిద్దలో సర్వే కొనసాగుతున్న దృశ్యం

నాగల్‌గిద్ద, నవంబరు 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని దామర్‌గిద్ద, ముక్తాపూర్, వల్లూరు గ్రామాల్లో కొనసాగుతున్న కులగణన సర్వేను మండల ప్రత్యేక అధికారి బాలరాం, ఎంపిడిఓ మహేశ్వర రావులు మంగళవారం పరిశీలించారు. గ్రామల్లోని ఇండ్లకు చేరుకుని ఎన్యూమరేటర్లు కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు పండరినాథ్ పాటిల్, నాయకులు మాణిక్‌రావు పాటిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

-ఎమ్మెల్యే కూనంలేని సాంబశివరావు

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంలేని సాంబశివరాం

నారాయణఖేడ్, నవంబరు 12 ప్రభాతవార్త: కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంలేని సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తామని వారి సమస్యలపై నిండు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. చాలీచాలని వేతనాలతో మున్సిపల్ అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల మధ్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరి సమస్యలపైన నిరంతరం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సమస్యలపైన ఎమ్మెల్యేతో పలు విషయాలు నాయకులు చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రకాష్‌రావు, జిల్లా కార్యదర్శి జలాలుద్దిన్ సిపిఐ డివిజన్ నాయకులు నర్సింలు, ఆనంద్, చిరంజీవి, అశోక్, సతీష్, అజార్ రుబీనా, పూజ తదితరులు పాల్గొన్నారు.

కుస్తీపోటీలలో గోకుల్ కృష్ణకి 3వ స్థానం

సిర్గాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: 68వ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పోటీ చేసిన గోకుల్ కృష్ణ (35 కెజిల విభాగంలో) 3వ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకున్న గోకుల్ కృష్ణను మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినంది షీల్డ్‌ను బహుకరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన గోకుల్ కృష్ణను పాఠశాల సిబ్బంది, పోషకులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.

బిజెవైఎం మండలాధ్యక్షుడిగా విష్ణు

మండలాధ్యక్షుడు విష్ణుకు నియామకపత్రం అందచేస్తున్న బిజెపి నేతలు

న్యాల్‌కల్, నవంబరు 12, ప్రభాతవార్త: బిజెవైఎం మండల అధ్యక్షులుగా సునార్ విష్ణును నియమిస్తూ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మంగళవారం నియామక పత్రాన్ని అందచేశారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విష్ణును మండల అధ్యక్షులుగా, మండల పార్టీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్, రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, ఒబిసి జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు శివాజీ పాటిల్‌లు నియామకపత్రం అందచేశారు. పార్టీ అభ్యున్నతికి తనవంతు కృషిచేస్తానని సునార్ విష్ణు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వార్, నాయకులు రాహుల్ పాలింకర్, మధుసూదన్‌రెడ్డి, నవన్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన

జోగిపేట, నవంబర్ 12, ప్రభాతవార్త: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని జోగిపేట ధార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన, దీపారాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జోగిపేటలోని క్లాక్‌టవర్ వద్ద వేదిక ఏర్పాటుచేసి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఐదుగంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలతో ఆరంభించి, జ్యోతి ప్రజ్వలనం అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. కొండాపుర హనుమాన్ మందిరం సంత్ సంగ్రామ్ మహారాజ్, హరి సర్వేశ్వరాంబికా శివయోగిల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కాగా, వారు ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులకు బోధించారు. అనంతరం సామూహిక దీపారాధన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

వెల్దుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో 44వ జాతీయ రహదారి ప్రక్కన గల శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో మంగళవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు హోమాదులు, కుంకుమార్చనలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచి నాగరాజు, నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

పన్యాలలో పేదలకు దుప్పట్ల పంపిణీ

హత్నూర నవంబరరు 12, ప్రభాతవార్త: తన పుట్టినరోజును పురస్కరించుకొని హత్నూర మండలం పన్యాల గ్రామంలో స్థానిక యువకుడు గ్రామంలోని పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశాడు. గ్రామానికి చెందిన పండిత్ కులకర్ణి తన పుట్టినరోజు సందర్భంగా వందమందికి దుప్పట్లు (బ్లాంకెట్లు) పంపిణీ చేశారు. ప్రస్తుతం హైదరబాద్‌లో ఉంటున్నప్పటికీ, పుట్టి, పెరిగిన తన ఊరు, గ్రామస్థులకు తనవంతు సహయంగా, దుప్పట్లు పంపిణీ చేశానని అన్నారు.

వికారాబాద్ ఘటనపై జిల్లా రెవెన్యూ అధికారుల నిరసన

సంగారెడ్డిబ్యూరో నవంబరు 11, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహసీల్దార్ ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ, ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు. రాములు, కార్యదర్శి కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందర్నీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందచేశారు. నిరసన కార్యక్రమంలో పరమేశ్వర్. జిల్లాలోని తహసీల్దార్‌లు రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాములు, ఆయా విభాగాల పర్యవేక్షకులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఆయా మండల, డివిజన్ కార్యాలయ రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను కలిసి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా వారికి వినతిపత్రం అందించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు

ఎస్ఎస్‌కె సమాజ్ నూతన కార్యవర్గం

జోగిపేట, నవంబరు 12, ప్రభాతవార్త: జోగిపేట ఎస్ఎస్‌కె సమాజ్ నూతన అధ్యక్షుడిగా రత్నపురి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు రత్నపురి చందర్, జగన్నాథంల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా రత్నపురి సంతోష్ కుమార్, కార్యదర్శిగా పూజారి రమేష్, కోశాధికారిగా రత్నపురి భాస్కర్, సహాయ కోశాధికారిగా శ్రావణ్ మనోహర్, సలహారులుగా చవాన్ సిద్ధేశ్, శ్రావణ్, నందు, కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ తమ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వరకట్న నిషేధం ఉన్న సమాజం మనదని, అలాగే దానిని కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మెదక్ రూరల్, నవంబరు 12 ప్రభాతవార్త: మెదక్ మండలం మగ్ధూంపూర్ గ్రామానికి చెందిన కంచం స్వామి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె 5 వేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. స్వామి మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మగ్ధూంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిరిధర్ గౌడ్, నాయకులు హన్మంత్ రెడ్డి, రజినీకాంత్, సుదర్శన్, మధు, యాదగిరి, శామయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

సిర్గాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని కిషన్ నాయక్ తండా, గౌడ్‌గావ్, కరణం తండా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను మంగళవారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ బోధన విధానమును, పిల్లలతో పాఠ్యాంశాలను చదివించి, ఏ మేరకు విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడుతున్నాయో ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం పట్ల ఎంఈఓ అభినందించారు. బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ ఆదేశాల మేరకు బాలల దినోత్సవం నిర్వహించి తల్లిదండ్రులతో పిటిఎం సమావేశం నిర్వహించాలన్నారు. పాఠశాల పరిశుభ్రతకు 3 నెలల డబ్బులు ఎఎపిసి అకౌంట్లలో జమ అయినందున సెప్టెంబరు, అక్టోబరు మాసాల డబ్బులు చెల్లించాలని, మెనూ ప్రకారం పెడుతూ వారానికి మూడుగ్రుడ్లు అందించాలన్నారు. సమావేశంలో శివకుమార్, సిఆర్‌పిలు ఉన్నారు.

విద్యార్థులకు శాస్త్రీయ దృష్టిని పెంచుదాం

-వెల్దుర్తి ఎస్ఐ రాజు

విద్యార్థులకు మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వెల్దుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త: శాస్త్రీయ దృష్టిని పెంచుదాం.. సమాజ ప్రగతికి తోడ్పడుదాం అని వెల్దుర్తి ఎస్ఐ రాజు, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్‌లు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, వెల్దుర్తి పోలీస్ శాఖల ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డ్రగ్స్, వ్యక్తిత్వ వికాసం, సైన్సు, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాజు, ఉప్పులేటి నరేష్‌లు హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు, భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సాదత్ మియా, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

సిర్గాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఎన్‌జిఓ సంస్థ ఆనందం కేరీర్ గైడెన్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఏ రంగాన్ని ఎంచుకోవాలన్న దానిపై వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు వరప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసర్ పాఠశాలలో...

మండల పరిధిలోని వాసర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు విద్యా భవిష్యత్తు వృత్తిపై ఇండియా ఇటరసీ ప్రాజెక్టు (ఐఎల్‌పి) కెరీర్ కౌన్సిలింగ్ శిక్షకులు విధిర ఆనందం అవగాహన కల్పించారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కేరర్ గైడ్ లైన్స్, 10 విద్యార్థులకు వివిధ కోర్సులు, కళాశాలల వివరాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులా దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హత్నూరలో కొనసాగుతున్న కుటుంబ సర్వే

కుటుంబ సర్వే పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి స్వప్న

హత్నూర నవంబరరు 12,ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కటుంబ సర్వే హత్నూర మండలంలో కొనసాగుతోంది. నాలుగవ రోజు మండలలోని అయా గ్రామాలలో ఎన్యూమరేటర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మంగళవారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామంలో జరిగిన సర్వేను, మండల ప్రత్యేక అధికారి స్వప్న పరిశీలించారు. సర్వే చేస్తున్న విధానం గురించి తెలుసుకొని, వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హత్నూర ఎంపిఓ యూసుఫ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు

గుమ్మడిదల, నవంబర్ 12 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని గండ జ్యోతి ప్రస్తాయము, ఓడి బియ్యం, కుంకుమార్చన, లక్ష దీపారాధన వంటి పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక ఏకాదశి సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారుగా 5-6 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అర్చకులు తెలిపారు. స్వామి వారిని ఎంపీడీవో ఉమాదేవి, స్థానిక సిఐ సుధీర్ కుమార్, కాంగ్రెస్ యువ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఉప్పల శశిధర్ గుప్తా సౌజన్యంతో పర్యవేక్షకులు సోమయ్య నేతృత్వంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి

నారాయణఖేడ్, నవంబరు 12 ప్రభాతవార్త: పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని గైరన్‌తండా పంచాయతీ పరిధిలోని అక్‌లైన్ తండాకు చెందిన విశ్లవాత్ కమలబాయి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నివాస గృహంలో కల్యాణలక్ష్మి చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదల కొరకు ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రెండువందల యూనిట్ల వరకు ఉచి తంగా కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్‌పాటిల్, రాంరెడ్డి, భక్షిరాం, మారుతినాయక్ పాల్గొన్నారు.

రామాయంపేటలో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

స్వాతి కుటుంబానికి న్యాయం చేయాలన్న డిమాండ్

సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఎబివిపి నాయకులు

రామాయంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త: బాసర త్రిబుల్ ఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి కుటుంబానికి న్యాయం చేయాలని, అలాగే ఎబివిపి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారు. రామాయంపేట మండలంలో మంగళవారం ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బాసర ఐఐటిలో ఆత్మహత్య చేసుకున్న సాయిప్రియ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. సుమారు అరగంట పాటు విద్యార్థులు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాస్తారోకో విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడకు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి అర్జున్, నవీన్, నాయకులు నరేందర్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

సిర్గాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన ఎ.బాల్‌రాజ్ అనారోగ్యానికి గురవడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో శంకరయ్య స్వామి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో బిజెపి వర్క్‌షాప్

సిర్గాపూర్‌లో బిజెపి వర్క్‌షాప్ నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

సిర్గాపూర్, నవంబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, నారాయణఖేడ్ ఇంచార్జి రవిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

చౌటకూరు, నవంబరు 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర హైస్కూల్ విద్యార్థులు సొసైటీ స్టేట్ గేమ్స్‌లో సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్ 14 విభాగం కబడ్డీ పోటీలో 2వ స్థానం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను వసతిగృహం వార్డెన్ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్‌జిఎఫ్‌టి పోటీల్లో సత్తా చాటిన 4గురు...

రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడల్లో బొమ్మారెడ్డిగూడెం టిడబ్లుఎహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు జె మహేష్, కె వినోద్, ఆర్ రమేష్, డి ధనసింగ్‌లు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన 15 మంది విద్యార్థులను వసతిగృహం వార్డెన్ అభినందించి అందుకు ప్రత్యేకంగా కృషి చేసిన పిఈటి డి.సోనేష్ కుమార్‌ను అభినందించారు.

రెవిన్యూ ఉద్యోగుల నిరసన

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేస్తున్న రెవిన్యూ ఉద్యోగులు

చౌటకూరు, నవంబరు 12, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్‌తో సాటు తహసీల్దార్, ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ కుమార్ సూచనలు మేరు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొమ్మరాములు, అసోసియేట్ అధ్యక్షులు మన్నె కిరణ్ కుమార్, గంగాధర్, కోశాధికారి దశరథ్, నాయకులు దినేష్, వీరేశం, అశోక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

పోలీసులు స్వాధీనం చేసుకున్న మట్టి టిప్పర్లు

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 12, ప్రభాతవార్త: అక్రమంగా మట్టిని రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని రామాయంపేట తహశీల్దార్ రజిని కుమారి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రామాయంపేట పట్టణ పరిధిలో అక్రమ మట్టి రవాణాచేస్తున్న 3టిప్పర్లు పట్టుకున్నామని పేర్కొన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామన్నారు. చట్ట విరుద్ధంగా మట్టి, ఇసుక అక్రమరవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎకరికైనా భవన నిర్మాణం, తదితర అవసరాల కోసం మట్టి రవాణాకు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతులు తీసుకోకుండా అక్రమ మట్టి రవాణాచేస్తే శాఖాపరంగా మొదటిసారి ట్రాక్టర్‌కు 5000 రూపాయల జరిమానా, టిప్పర్‌కు 25వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, చట్టవిరుద్ధ పనులకు శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

రామాయంపేట, నవంబరు 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. రామాయంపేట పట్టణంలో ఉన్న మల్లెచెరువులో 30,440 చేపపిల్లలను విడుదల చేశారు. కార్య